
# దేవత

ఎం.వి.ఎస్.ఎస్. ప్రసాద్



అది వేసవికాలం. సమయం ఉదయం ఆరు గంటలయ్యింది. భానుడు తన ప్రతాపాన్ని చూపించడానికి సన్నద్ధం అవుతున్నాడు. రైలు వేగంగా పరిగెడుతోంది. చల్లటిగాలి వీస్తుండడంతో ప్రాణానికి హాయిగా అనిపించింది నాకు. ఇక నాలుగు గంటలు ప్రయాణం చేస్తే గమ్యం చేరుకుంటాను. చాలా రోజులుగా వ్యాపార వ్యవహారాలపై తిరుగుతున్న నాకు ఎప్పుడెప్పుడు ఇంటికి వెళతానా, ఎప్పుడు భార్యాపిల్లల్ని చూస్తానా అని ఆతృతగా ఉంది. రైలులో నాకు ఎదురుగా ఒక ముసలాయన కూచున్నాడు.



ఆయనకి సుమారు ఎనభై సంవత్సరాలు ఉంటాయి. మాటలలో తెలిసింది విధిలేక ఒక్కడూ ప్రయాణం చేస్తున్నాడట. ఆయనకు బి.పి, షుగరు, గుండె జబ్బు ఉన్నాయట. నిజానికి ఆ వయస్సుతో, అనారోగ్యంతో ఒంటరిగా ప్రయాణం చెయ్యడం చాలా కష్టం. ఆ విషయమే నేను ప్రస్తావిస్తే ఆయన వేదాంతిలా నవ్వి దిక్కులేని వారికి దేవుడే దిక్కు అన్నాడు.

రైలు ఏదోస్టేషనులో ఆగింది. నేను ఆయనకు కాఫీ, టిఫిను తెచ్చి ఇచ్చాను. ఆయన కళ్ళలో కృతజ్ఞతాభావం ప్రస్ఫుటంగా కనిపించింది. కొంతమందికి ఎంత సహాయం చేసినా కృతజ్ఞత ఉండదు సరికదా మనకే అపకారం తలపెడతారు. కాని ఆయన నేను చేసిన అతి చిన్న సహాయానికి పొంగి పోయాడు.

అది ఆయన గొప్పతనం. రైలు ప్రయాణిస్తోంది.

ముసలాయన ప్రక్కన ఒక నడి వయస్కురాలైన స్త్రీ, ఆమె కూతురు కూచొని ఉన్నారు. అమ్మాయి ఒడిలో పసిపాప ఉంది. ఆపెద్దావిడ రైలు ఎక్కిన దగ్గర నుంచీ తను ఎంత గొప్పదో ఎంత దయార్ద్ర హృదయురాలో చుట్టు ప్రక్కల వారందరికీ గొప్పగా చెప్పడం గమనించాను.

ఆవిడ తన ధోరణిలో నాకేసి తిరిగి ఏదో చెప్పబోయింది. నేను అనాసక్తిగా ఉండడంతో ఆప్రయత్నం విరమించుకుంది. న్యూస్‌పేపరు అందుకున్నాను. రైలు ఆగింది. ఏదో చిన్న స్టేషను. అక్కడ హాల్టులేదు. ఊరు స్టేషనుకి చాలాదూరంలో ఉంది. బహుశా ముందు వెళ్ళిన రైలు ఇంకా క్లియర్ అవలేదేమో. ఎంతసేపటికి రైలు కదిలే సూచనలు కనిపించలేదు. నిమిషాలు, గంటలు గడవసాగాయి. సమయం పది గంటలయ్యింది. ఎండ తీవ్రత పెరగసాగింది. నాలో కొంచెం అసహనం మొదలు అయ్యింది. ఎందుకంటే రైలు మామూలుగా వెళితే ఆ సమయానికి మా ఊరు చేరేవాడిని. నేను రైలు దిగి గార్డు దగ్గరికి వెళ్ళి వాకబు చేసాను. ఆయన చెప్పిన సమాధానం వినేసరికి నాకు నీరసం ఆవహించింది. అంతకు ముందు వెళ్ళిన రైలు ప్రమాదానికి గురయ్యిందట. రైలు ఎప్పుడు కదులుతుందో చెప్పలేడట. నేను నెమ్మదిగా నడుచుకుంటూ వెళ్ళి నాసీటులో చతికిలబడ్డాను. మరలా చదివిన పేపరే అందుకున్నాను. తరువాత నేను రైలులో కొన్న పుస్తకం పూర్తి చేసాను.

రైలు నిశ్చలంగా ఉండి పోయింది.

మధ్యాహ్నం రెండు గంటలయ్యింది. వడగాడ్పు తీవ్రంగా ఉంది. ఎక్కువ మంది ప్రయాణికులకు తిండి తిప్పలులేవు. ఏదో కొంతమంది మాత్రం తమతో తెచ్చుకున్నవి తింటున్నారు. నా ఎదురుగా కూచున్న తల్లి కూతురు ఎవరన్నా ఏమన్నా అడుగుతారేమోనన్నట్లు దాచుకు దాచుకు మరీ తిన్నారు. నాకు పరవాలేరు. కానీ ఆ ముసలాయన...''అమ్మా. కొంచెం మంచి నీళ్ళు ఇస్తారా!?'' అని ప్రక్కనే కూచున్న తల్లీ కూతుళ్ళని అడిగాడు.

''మా దగ్గర కొంచెమే ఉన్నాయి. మాకు అవసరమైతే... దిక్కు మాలిన రైలు ఎప్పుడు కదులుతుందో'' అంది పెద్దావిడ కిటికీలోంచి బయటకు చూస్తూ.

అమ్మా! గొంతు ఎండి పోతోంది. నాలుక పిడచకట్టుకుపోతోంది... ప్రాణం కడగంటి పోతోందమ్మా...కొంచెం నీళ్ళు ఇస్తే...'' దీనంగా అర్థించాడు ముసలాయన. ఆయన అభ్యర్థన విని మొహం తిప్పేసుకుంది పెద్దావిడ.

''ఉండండి...నేను పట్టుకొస్తాను'' అంటూపెట్టెలో మిగిలిన వాళ్ళ దగ్గర నీళ్ళు దొరుకుతాయేమోనని ప్రయత్నించసాగాను. నా ప్రయత్నం సఫలం కాలేదు.

''ప్రక్క స్టేషనులో రైలు ఆగుతుంది. అక్కడ నీళ్ళు పట్టుకొచ్చి మీకు ఇస్తాను... పాపం ఆ ముసలాయనకి...'' నేను ఎదురుగా కూర్చొని ఉన్న వాళ్ళని అర్థించబోయాను.

''ఆ దిక్కుమాలిన నీళ్ళు మాకొద్దులేండి'' పెద్దావిడగయ్యిమంది.

ఇంక నేను మాట్లాడలేక పోయాను. బాత్రూములో నీళ్ళు వస్తున్నాయేమోనని చూసాను. ఉపయోగం లేక పోయింది. నిజానికి ఆ నీళ్ళు త్రాగడం ప్రమాదమే. కానీ అప్పటి పరిస్థితి అది.

అంతలో ఒక అడుక్కునే అమ్మాయి అక్కడకు వచ్చింది. ఎప్పుడు స్నానం చేసిందో బహుశా ఆమెకే తెలియదేమో! దుస్తులు అసహ్యంగా ఉన్నాయి. శరీరం జిడ్డు కారుతూ ఉంది. చంకలో చంటి బిడ్డ. అసలే అందరూ చికాకుగా ఉన్నారేమో ఆ కోపం అంతా ఆమె మీద చూపించసాగారు. కొందరు విసుక్కుంటే కొందరు చీదరించుకున్నారు. ఇంకొందరు అసహ్యించుకున్నారు. నేను సహనం కోల్పోయాను.



## బుల్లి స్టార్లు

సినిమా తారల పిల్లలు కూడా తారలే అన్నది తెలుగు సినిమా రంగానికే కాదు హాలీవుడ్‌కు కూడా వర్తిస్తుంది. నిజానికి ఈ గోల ఇక్కడ కన్నా అక్కడే ఎక్కువ. మన తెలుగు సినిమా నటుల పిల్లలకి వయస్సు వచ్చేవరకైనా వాళ్ళ మానాన వాళ్ళు బతికే వీలుంటుంది. హాలీవుడ్ నటుల పిల్లలకా స్వేచ్ఛ లేదు. చిన్నప్పటి నుండే వారిని కెమెరా కళ్ళు వెంటాడుతూంటాయి. వారి ఫోటోలు పత్రికల్లో ప్రముఖంగా ప్రచురింపబడుతుంటాయి. పుట్టడం పుట్టడమే వాళ్ళు లైమ్‌లైట్‌లోకి వచ్చిపడతారు. స్టార్‌కి ఎంత డిమాండ్ ఉంటే వారి వారసులైన బుల్లి స్టార్స్‌కూ అంతే డిమాండ్ వుంటుంది. దీనికి ఉదాహరణే ఇటీవల అమెరికాలో 'ఓకే! మేగజైన్' నిర్వహించిన సర్వే. హాలీవుడ్‌లో అందరికన్నా ఫాషనబుల్‌గా దుస్తులు ధరించే పిల్లలెవరు- అంటూ ఇటీవల ఆ పత్రిక ఒక సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో 'మిషన్ ఇంపాజిబుల్' లాంటి హిట్ చిత్రాల్లో హీరోగా నటించిన టామ్ క్రూయిజ్ కూతురు 'సూరి' ప్రథమ స్థానాన్ని ఆక్రమించింది. తర్వాత స్థానాన్ని స్టార్ కపుల్ బ్రాడ్‌పిట్ – అంజెలీనా జోలీల కూతురు 'షిలోవా' అందుకుంది. ఈ పిల్లల దుస్తులు డిజైన్ చేయడానికి ప్రత్యేకంగా ఫ్యాషన్ డిజైనర్లు కూడా ఉంటారట!

"ఇక్కడ త్రాగడానికి నీటి చుక్క, తినడానికి ఏమి దొరకక మేము చస్తుంటే మధ్యలో నీ గొడవ ఏమిటి? ఆముసలాయనకి దాహం అంటుంటే త్రాగడానికి నీళ్ళులేవు. ఏంచేయాలా అని బుర్ర బ్రద్దలు కొట్టుకుంటూంటే మధ్యలో నీ గోల ఏమిటి!?" అని విసుక్కున్నాను నేను.

"నేను ఇంటన్నా అయ్యగారూ... ఆపెద్దయ్యగారికి కొంచెం నీళ్ళింవడమ్మా" అంటూ ఆ అమ్మాయి ఆ పెద్దావిడ వైపు తిరిగి అడిగింది.

"నువ్వెవత్తివే నాకు చెప్పడానికి!!" ఆవిడ ఆ అమ్మాయి మీద కస్సుమంది.

"అది కాదమ్మా... " ఏదో చెప్పబోయింది ఆ అమ్మాయి.

"నోరు మూస్తావా? నాలుగు తగిలించ మంటావా!? రైల్లో అడుక్కోవడమే తప్పు. పైగా చచ్చు సలహాలొకటి" గొంతు పెంచి అరవ సాగింది. ఆవిడ.

ముసలాయన దాదాపు సొమ్మసిల్లి పోయాడు. ఇక క్షణమో, గడియో అన్నట్లు తయారయ్యింది ఆయన పరిస్థితి. నేను అప్పుడు అక్కడున్న ఊరులోకి వెళ్ళి ఏమైనా తీసుకొద్దామన్నా ఊరు కనుచూపుమేరలో లేదు. ఆ వడగాల్పులో కాలినడకన అంత దూరం వెళ్ళిరావడం... నేను నిస్సహాయంగా చూస్తూ కూచున్నాను.

నేను తేరుకుని అన్ని కంపార్టుమెంట్స్‌లోనూ ప్రయత్నించసాగాను. ఎక్కడ చూసినా ఖాళీ బాటిల్స్ దర్శనమిచ్చాయి. నీటిబొట్టు కూడా దర్శన మివ్వలేదు.

నేను రైలంతా తిరిగి వచ్చేసరికి ముసలాయన పరిస్థితి బాగాలేదు.

"దాహం బాబూ!! కొన్ని నీళ్ళు ఇప్పించండి" అంటూ ముసలాయన నన్ను దీనంగా వేడుకోసాగాడు.

ఒక విషయం స్ఫురించేసరికి నాలో అదోరకమైన భావన ప్రవేశించింది. నాకు లక్షల ఆస్తి ఉంది. కారు, మేడ ఉన్నాయి. కానీ అవన్నీ ఇచ్చినా ఆక్షణంలో నీళ్ళు సంపాదించలేను!!? నేను ఎంత డబ్బు ఇవ్వడానికి సిద్ధపడ్డా గ్రుక్కెడు నీళ్ళు సంపాదించలేక పోయాను.

"బాబూ.... దా...హ...ం" ఇక మాట్లాడడానికి కూడా ఓపిక లేదన్నట్లు సంజ్ఞ చేయసాగాడు ముసలాయన. నేను ఆఖరి ప్రయత్నం చేసాను.

"ఏమండి...కొంచెం నీళ్ళు ...పాపం ఆ పెద్దాయనకి" నా మాటలు పూర్తి కాకుండానే అందుకుంది ఆ పెద్దావిడ. కూతురు ఏదో చెప్పబోతూంటే నోరు మూసేసింది.

"పచ్చి బాలింతరాలు... చంటిపిల్ల... కాచి చల్లార్చిన నీళ్ళు ఇచ్చేస్తే ఎలా!?

"అవి కాదండీ... మీరు వేరే బాటిల్ లోవి త్రాగుతున్నారు కదా. అవి" మెల్లిగా అన్నాను.

"అహc... ఆ నీళ్ళు కాసిని ఆయనకి ఇచ్చేసి... నేను గొంతుకు ఎండి చావాలన్న మాట"

"అదికాదండీ... రైలు కదిలితే ప్రక్క స్టేషనులో మీకు నాలుగు బాటిల్లు తెచ్చి ఇచ్చే బాధ్యత నాది" హామీ ఇవ్వబోయాను.

"అలాగే కానియ్ బాబూ...బాటిల్ నీళ్ళుకొని ఆయనకు ఇయ్యి. ఇంక నన్నగడం దేనికి!?"

"ఇంకా రైలు బయలు దేరాలి...స్టేషను రావాలి.. అంతవారకూ.. ఆయన పరిస్థితి బాగాలేదు.. " ఇంకా ఏదో చెప్పబోయాను.

"చూడు బాబు... ఈ ప్రపంచంలో అందరి ప్రాణాలు కాపాడి ఉద్ధరించే శక్తి నాకులేదు గానీ... నన్నొదిలెయ్" అంటూ బయటకు చూడసాగింది.

ఆవిడ వంక నాశక్తి వంచన లేకుండా కోపంగా, అసహ్యంగా చూసాను. నా చూపులకే శక్తి ఉంటే ఆక్షణంలో ఆవిడ భస్మమైపోయేది. అంతలో అడుక్కునే అమ్మాయి అక్కడ ప్రత్యక్షమయ్యింది. ఆమె ఎక్కువ దూరంలో లేదనే విషయం, ఆమె దగ్గరలోనే బిగ్గరగా అడక్కోవడం ద్వారా తేటతెల్లమయ్యింది. ఆమె నాకేసి భయం, భయంగా చూస్తూ ముసలాయనని సమీపించసాగింది. నాకేసి తిరిగి ఏదో చెప్పబోయి ఆ ప్రయత్నం విరమించింది. ఏం జరుగుతోందో నాకు అర్థం కాలేదు.

ఎంతో మురికిగా ఉన్న సంచిలోంచి అంతకంటే మురికిగా ఉన్న వాటర్ బాటిల్ బయటకు తీసింది.

నా కన్నులు సన్నమయ్యాయి. భృకుటి ముడిపడింది. ఆమె బాటిల్ మూతతీసి, బాటిల్‌ని ఆముసలాయన నోటికి అందించింది.

"బాబుగారు... ఈ నీళ్ళు తాగి కొంచెం గొంతుక తడుపుకోండి...దాహం తగ్గుతుంది... పేణం నిలుత్తుంది... మీరు పెద్దోరు నేను అడుక్కు నేదాన్ని... నా దగ్గరున్న బాటిల్ నీరిత్తే మీరేమను కుంటారో అని బయపడ్డాను. ఆగిపోయాను... ఇప్పుడు దైర్నం సేత్తన్నాను... ఏటి అనుకోకండి" అంటూ మెల్లిగా నీరుత్రాగించసాగింది.

ఆక్షణంలో ఆమె దప్పికగొన్న బిడ్డకు స్తన్యం ఇస్తున్న ఒక మాతృమూర్తిలా కనిపించింది. మనస్సులోనే ఆమెకు వేయినమస్కారాలు సమర్పించుకున్నాను.

ఆక్షణంలో స్వార్థం, అసూయ, అహంకారాలతో నిండిన కల్మష హృదయాలు కలిగిన మా అందరికంటే ఆమె ఎంతో ఉన్నతంగా కనిపించింది. ఎందరో నరరూప రాక్షసులున్న ఆ రైలులో ఒక దేవతలా కనిపించింది. ముసలాయనకి నీరు పట్టించి ఒక చిన్న బిస్కట్ పేకెట్ సంచిలోంచి తీసి ఆయన చేతిలో ఉంచుతూ" బాబుగారు రెండు ముక్కలు నోట్లో వే సుకోండి...కాస్త ఆకలి, నీరసం తగ్గుతాయి" అని బయంగా నావేపు చూస్తూ వెళ్ళి పోసాగింది. డబ్బు కోసం జేబులో పెట్టిన చేతిని తీసేసాను. ఆ సమయం ఆమె చేసిన పనికి ఎవరు విలువ కట్టగలరు!?

ఒక బిడ్డ ఆకలి, దాహం తీర్చిన ఆ దేవతకు అప్రయత్నంగా చేతులు జోడించాను.

## భవిష్యత్ మీద కొండంత ఆశ...

వర్తమానం కన్నా భవిష్యత్ మీదే చాలా మంది ఆశలు పెట్టుకుంటారు. ఈరోజు కాక పోయినా రేపైనా కలిసిరాదా అన్నది కొందరి వాదన. దీనికి సినీతారలు మినహాయింపేమీ కాదు. ఇప్పటి వరకూ తారగా పెద్దగా గుర్తింపు రాకపోయినా తను చేసిన సర్కార్ మీద సుహాసిని కొండంత ఆశలు పెట్టుకుంది. ఈ సినిమా ఈ నెలాఖరులో విడుదల కానుంది. విజయానంద్ సరసన నటించిన సుహాసిని ఈ సినిమా తనకు గుర్తింపు తీసుకువస్తుందన్న ధీమాను వ్యక్తం చేస్తోంది. సిక్త్ సెన్స్ నేపథ్యంలో సాగే ఈ సిని మాకి ఫణిరాజా దర్శకత్వం వహించారు.

